70 సార్లు రక్తం, ప్లాస్మా ప్లేట్‌లెట్స్ దానం

జగిత్యాల రూరల్, అక్టోబర్ 25: జిల్లా కేంద్రంలోని ఆరోగ్య దవాఖానలో పట్టణానికి చెందిన మహిత్ అనే వ్యక్తి డెంగ్యూ ఫీవర్‌తో బాధ పడుతున్నాడు. అత్యవసరంగా బీ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో రక్తదాతల అనుసంధానకర్తలు మజూర్ బాయ్, అబ్దుల రసీద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు తెలంగాణ ప్రాణదాతల ఫౌండర్ మహమ్మద్ బాబు జాన్‌బాయ్‌కు సమాచారం అందించడంతో బుధవారం భారతి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి ప్లేట్‌లెట్స్ దానం చేసి ప్రాణ దాతగా నిలిచారు. ఇప్పటి వరకు రక్తం, ప్లాస్మా ఫ్లెట్‌లెట్స్ అన్ని కలిపి 70వ సారి డొనేషన్ చేసినట్లు పేర్కొన్నారు. ప్లేట్ లెట్స్ దానం చేసిన జాన్‌బాయ్‌ను పలువురు సామాజిక సేవకులు, రక్తదాతలు అభినందించారు.

రూ.1,94,500 నగదు సీజ్

కొడిమ్యాల, అక్టోబర్ 25: దొంగలమర్రి స్టేజీ వద్ద బుధవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రూ.1,94,500 నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ వెంకట్రావ్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును పట్టుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మల్యాల సీఐ కొటేశ్వర్ సిబ్బంది ఉన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

ఎన్నికైన నూతన కార్యవర్గం

మంథని, అక్టోబర్ 25: మంథని గౌడ సంఘం అధ్యక్షుడిగా మాచీడి సత్యనారాయణగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో గౌడ సంఘం నాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. గౌడ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఆరెల్లి మల్లయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాటి బాలయ్య గౌడ్, కోశాధికారిగా పొన్నం మోహన్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మాచిడి సత్యనారాయణగౌడ్, భీముని గోపాల్ గౌడ్, కమ్మగోని శంకర్‌గౌడ్, తాటి వెంకటేశ్ గౌడ్, మాచిడి లింగయ్యగౌడ్‌లను ఎన్నుకున్నారు. గౌడ నాయకులు పూదరి సమ్మయ్యగౌడ్, మాచీడి మోహన్ గౌడ్, మాచిడి కిష్టయ్యగౌడ్, పొన్నం చంద్రయ్యగౌడ్, తాటి బుచ్చయ్య గౌడ్, మాచీడి రవితేజగౌడ్ పాల్గొన్నారు.

కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీలు

రామగిరి, అక్టోబర్ 25: సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏఎల్‌పీ, డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీలను రెండు రోజుల పాటు స్థానిక రాణీ రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించబడుతాయని అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో సింగరేణిలోని అన్ని రీజియన్ల క్రీడాకారులు పాల్గొంటారని , ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

అనుక్షణం భద్రతతో పని చేయాలి

ఏఎల్‌పీ గనిలో ఉన్నతాధికారులు

రామగిరి, అక్టోబర్ 25: గనిలో విధులు నిర్వహించే సమయంలో అనుక్షణం భద్రతతో పని చేయాలని సేఫ్టీ జీఎం కే గురువయ్య అన్నారు. రామగుండం సేఫ్టీ జీఎం సాంబయ్య, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావులతో కలిసి ఏఎల్‌పీ గనిని బుధవారం సందర్శించారు.రక్షణ చర్యలను పరిశీలించారు.పని స్థలాల వద్ద ఉద్యోగులతో మాట్లాడి రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్త చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచ్ ఎంట్రీల పని స్థలాలను పరిశీలించారు. సేఫ్టీ జీఎం మాట్లాడుతూ పని స్థలాల్లో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట అధికారులు నాగేశ్వరరావు, కే రాజేందర్, ఇంజినీర్లు రఘురాం, నాగరాజు, సూపరింటెండెంట్ కే జనార్దన్ ఉన్నారు.

అతివల ఓట్లే కీలకం !

కోరుట్లలో పురుషుల కన్నా అధికం

మెట్‌పల్లి, అక్టోబర్ 25: అసెంబ్లీ ఎన్నికల్లో అతివల ఓట్లు కీలకం కానున్నాయి. కోరుట్ల నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో 2,36,773 ఓటర్లు ఉండగా అందులో సర్వీస్ ఓటర్లు 47, థర్డ్ జెండర్ 4పోగా మహిళలు 1,23,692 మంది, పురుషులు 1,13,030 ఉన్నా రు. పురుషుల కంటే మహిళలే అధిక ఉండడం, ఎన్నికల్లో గెలుపోటమిలో నిర్ణయాత్మకమైన శక్తి మహిళా ఓటర్ల ఓటింగ్ సరళిని బట్టి తెలుస్తుంది.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రాధాన్యం

బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో మహిళలకు ప్రాధాన్యమిచ్చింది. ఇప్పటికే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బీడీ కార్మికులకు జీవనభృతి వంటివి ఉన్నాయి. మ్యానిఫెస్టోలో మహిళా సంక్షేమం కోసం సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేల పింఛన్, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, కేసీఆర్ బీమా..ప్రతి ఇంటికి ధీమా వంటి పథకాలు మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

ఎర్దండిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25: ఎర్దండి, వేములకుర్తి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బుధవారం కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరామర్శించారు. ఎర్దండిలో కల్లెడ సురేశ్ కొద్ది రోజుల కింద దుబాయ్‌లో మృతి చెందగా, వేములకుర్తిలో దొనికెల చిన్నగంగాధర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుబూతి వ్యక్తం చేశారు. కాగా ఎర్దండిలో కల్లెడ సురేశ్ కుటుంబానికి ఇల్లు లేకపోవడంతో ఇంటి నిర్మాణానికి కృషి చేస్తానని, అలాగే సురేశ్ భార్యకు విద్యార్హతను బట్టి ఉద్యోగ మార్గాన్ని చూపుతానని, తక్షణ సహాయం కింద రూ.10వేల నగదును అందజేశారు. ఆయన వెంట సర్పంచులు కల్లెడ లక్షణ, సున్నం నవ్యశ్రీ, నాయకులు శేఖర్, నేమూరి సత్యనారాయణ, పెంట లింబాద్రి, గణేశ్, తెడ్డు రాజారెడ్డి, గంగాధర్, సున్నం సత్యం, అసతి రాజన్న, దేశెట్టి రాజారెడ్డి పాల్గొన్నారు.

యువ నాయకుడికి అవకాశమివ్వండి

మెట్‌పల్లి రూరల్ : వెల్లుల్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల రూరల్ : నాగులపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను గెలిపించాలని గ్రామాల్లో ప్రచారం

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 25: యువ నాయకుడు, కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను గెలిపించాలని ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. బుధవారం వెల్లుల్ల గ్రామంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ముత్యాల నరేశ్, ఉపాధ్యక్షుడు నల్ల భూమేశ్, కొంతం శ్రీనివాస్, బందెల రాజు, అక్కపల్లి రవి, శివ, రాజు, చిన్నయ్య, రెహమాన్, శేఖర్, అరవింద్, వెంకటేశ్, శ్రీను, చందు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, అక్టోబర్ 25 : నాగులపేట గ్రామంలో డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామశివారులోని నాగులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి మరోసారి కేసీఆర్‌ను సీఎం చేసుకోవాలని, కోరుట్ల నియోజవర్గ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ప్రతిపక్ష నాయకుల మాయమాటలు, అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బొదుగం సుధాకర్, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి నారాయణరెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖయ్యూం, నాయకులు కుంట రవి, ఆరె రాజగంగారాం, వంగ రాజలింగం, వెంకటి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

మల్లాపూర్ : బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు

మల్లాపూర్, అక్టోబర్ 25: మండలకేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో బుధవారం బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తదామరాజుపల్లిలో బతుకమ్మ ఆడుతున్న ఎంపీపీ సరోజన

కోరుట్ల రూరల్, అక్టోబర్ 25: మాదాపూర్, సంగెం గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాదాపూర్ గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజ పాల్గొని బతుకమ్మ ఆడారు. మాదాపూర్ గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడి గ్రామశివారులోని చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దారి శెట్టి లావణ్య, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారి శెట్టి రాజేశ్ దంపతులు, సంగెంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప ప్రజాప్రతినిధుల, నాయకులు పాల్గొన్నారు.